


# నవభూమి

## జిల్లా అనుబంధం

02 జులై,2025 బుధవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# స్థానిక సమరానికి సిద్ధం కండి

- కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి రామసహాయం పిలుపు
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి
- లక్ష్మిదేవిపల్లి మండలంలో ఖమ్మం ఎంపి ఆర్ఆర్ఆర్ విస్తృత పర్యటన





**కొత్తగూడెం జూల్కె 1 నవభూమి ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మిదేవిపల్లి మండలం బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మిదేవిపల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్లమురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంపి కి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి 4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ పాక్స్ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, టెలికం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, లక్ష్మిదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వరుస నరసింహారావు, పెట్టి ఎంకన్న, పూసమ్ సత్యనారాయణ, బుర్ర శంకర్, పాయం లక్ష్మీనరసు, బరపాటి శ్రీను, పట్టాభి, రమణారెడ్డి, బట్టు రమేష్, నరేష్, దేవరగట్ల ప్రసాద్, కొంపల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, వజ్జా చందు, బోయిన్పల్లి రాము, మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, అంతడుపుల కృష్ణ, సూరిబాబు, జరీనా, రమ, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ శ్రీను, గొల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, మాజీ సర్పంచ్ లు చింతా సుజాత, బాధవత్ అనూష, పూనెం సంధ్య, పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగో రోడ్డు ప్రమాదంలో కొత్తగూడెం వాసి మృతి







**కొత్తగూడెం జూలై 1 నవభూమి ప్రతినిధి:** సౌత్ ఆఫ్రికాలోని కాంగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తగూడెం శ్రీనగర్ వాసి మంగళవారం మృతి చెందారు. వివరాలు శ్రీనగర్ 5 వ లైన్‌లోనివాసం ఉండే అక్రం కుమారుడు సయ్యద్ అనీస్ (44) దుబాయ్‌లో ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కంపెనీ వాళ్ళు వివిధ దేశాలకు పని నిమిత్తం పంపుతూ ఉంటారు. అలాగే కాంగో వెళ్లారు. మంగళవారం కారులో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అతనికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబం మొత్తం దుబాయ్ లో ఉంటుంది. అక్కడ ప్రమాదం జరిగిన విషయం కొత్తగూడెం పోలీసులకు సమాచారం వచ్చింది. శ్రీనగర్ మాజీఉప సర్పంచ్ లగడపాటి రమేష్ ద్వారా ఇక్కడ తండ్రికి సమాచారం ఇచ్చారు.

కొత్తగూడెం డిఎస్పీ షేక్ అబ్దుల్ రహ్మాన్ శ్రీనగర్‌లో తండ్రిని పరామర్శించారు.

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఫోన్‌లో పరామర్శించి, ధైర్యం చెప్పారు. భౌతిక కాయం రెండు రోజుల్లో కొత్తగూడెం చేరుకునే అవకాశం ఉందని సమాచారం

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్
- సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి
- మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

8

**ఖమ్మం నవభూమిబ్యూరో, జూలై 01:** కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు.



# చేపలను కట్ చేసిన కలెక్టర్

- చేపల బోన్‌లెస్ విధానం వివరించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం జూలై 1 నవభూమి ప్రతినిధి:** కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఫిష్ వ్యాపారులు, మత్స్యకారులతో కలిసి చేపలను బోన్‌లెస్‌గా (ముళ్లు లేకుండా) తయారు చేసే విధానం పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ విధంగా చేపలను బోన్‌లెస్‌గా తయారు చేయడం ద్వారా వాటి మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ విధానం నేర్చుకోవడం ద్వారా మత్స్యకారులు, ఆదివాసీ సముదాయాలు, చేపలపై ఆధారపడి జీవించే కుటుంబాలు, ఎస్ హెచ్ జి మహిళలు తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. బోన్‌లెస్ చేప ముక్కలను పిల్లలు, పెద్దలు సులభంగా తినగలిగే విధంగా ఉండటంతో మంచి పోషకాహారం అందించే అవకాశం ఉందని వివరించారు. బోన్‌లెస్ చేప ముక్కల ద్వారా చికెన్ టిక్కా లాంటి రక రకాల వంటకాలు,ఐటమ్స్ తయారు చేసి, చేపలకు కొత్త విలువ చేర్చవచ్చని తెలిపారు. తద్వారా చేపలను తినే ప్రజలకు కొత్త రుచులు అందించడం, ఆదాయాన్ని పెంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. అలాగే, చేపల తలలు, మిగిలిన భాగాలతో పోషక విలువ గల రుచికరమైన సూప్ తయారు చేసి జిల్లా వాసులకు అందించడం ద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ సంపాదించుకోవచ్చునని, అలాగే మిగిలిన వ్యర్థాలను ఎరువుగా వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ ప్రయత్నం ద్వారా మత్స్యకారులు, ఫిష్ వ్యాపారులు, ఎస్ హెచ్ జి మహిళలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని, ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు ఆదాయ మార్గాలను కూడా విస్తరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విధానాన్ని ప్రోత్సహించి మరిన్ని కుటుంబాలు లబ్ధిపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు

# సమ్మె నోటీసు ఇచ్చిన ఆశా వర్కర్లు



**గుండాల జులై 1 నవభూమి:** స్థానిక గుండాల పీహెచ్సీ లో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయు ఆద్వర్యంలో స్థానిక ఆశా ఫెసిలిటెటర్ కి సమ్మె నోటీసును ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు ఇచ్చారు. అనంతరం యూనియన్ నేత ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, ఆశా వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సుశీల లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులకు ఆకులంగా పనిచేస్తున్నారని, కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నరని, అందులో భాగంగా కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరోజినీ, లక్ష్మీ నరసమ్మ, విజయలక్ష్మి, పార్వతి, కళావతి, వినోద, లక్ష్మీ, వసంత, రామక్క, ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


# ఇంటర్ విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన ప్రిన్సిపాల్



**అశ్వాపురం జులై 1 నవభూమి:** ప్రభుత్వ జూనియర్ కళాశాల అశ్వాపురంలో మంగళవారం మొదటి సంవత్సరం కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ నెల్లూరు శేషుబాబు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులుకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అంతేకాకుండా అంతర్జాతీయ మాదకపదార్థాల (డ్రగ్స్) వినియోగ వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీలో పాల్గొన్న విద్యార్థులు ఓంకారిణి, శ్రేష్ట, బాను, ప్రీతి, రాజేశ్వరి, కస్తూరీలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎస్డి గ్రామర్ స్కూల్లో సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

**కూకట్పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం యస్.యస్.డి గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా స్నేహితులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, స్రవంతి, వై. భాస్కర్ రెడ్డి, గోపాల్ రావు, వేణు తదితరులు పాల్గొన్నారు. రవీందర్ రావుకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా ఘన సన్మానం












**తల్లాడ, నవభూమి, జులై 1:** తల్లా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా తల్లాడ మల్లారం నారాయణపురం చుట్టుప్రక్కల గ్రామాలలో ప్రభుత్వ సబ్ సెంటర్ల నందు విధులు నిర్వహించే డాక్టర్స్ అందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ నీలిమ, లను డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మహేష్, డాక్టర్ గోపి, డాక్టర్ విజయ్ చందర్, డాక్టర్ నిష్మ, డాక్టర్స్ ను ఘనంగా డాక్టర్స్ డే సందర్భంగా శాలువాలు తోటి పూలమాలలు తోడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్ డిస్టిక్ జాయింట్ సెక్రటరీ దార శ్రీనివాసరావు, ఎలెక్ట్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, ఎలెక్ట్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, వీరు మాట్లాడుతూ డాక్టర్ యూత్ అనేది చాలా అమూల్యమైనదని అమ్మ జన్మనిస్తే ప్రాణాలను కాపాడేది డాక్టర్ ఒక్కడేనని దైవంతో సమానం అని వైద్య వృత్తి అనేది ఎంతో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజల ప్రాణాలను కాపాడటంలో డాక్టర్ పాత్ర సమాజంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని. అలాగే కరోనా టైంలో కూడా వారి ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించటంలో వారి పాత్ర ఎంతో అమూల్యమైందని వారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, ఎలక్ట్ సెక్రెటరీ నంబూరి కనకదుర్గ ప్రసాద్, ఎలెక్ట్ ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, కటికి వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, సిరికొండ సతీష్, తోట శ్రీనివాసరావు, తోట మురళి, దాసరి శ్రీనివాసరావు, గుడిపల్లి బాలకృష్ణ, మూలగుండ్ల నాగేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది లైన్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

■ ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, టౌన్ ఎస్ఐ రామకృష్ణ. స్వప్న





**భద్రాచలం జులై 1 నవభూమి ప్రతినిధి:** మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రామాలయం ప్రాంతం లో మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పట్టణ ఎస్ఐలు రామకృష్ణ, స్వప్నలు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువతను ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో పడి మీ ఆరోగ్యాలను జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని వారు సూచించారు. అలాగే సమాజం పట్ల ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా నడవాలని కోరారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు బాధ్యత చేపట్టాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకం తెలిసిన యెడల పోలీస్ శాఖకు సంవత్సరం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల.మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల శ్రీను, రామ్మూర్తి, రాంబాబు, ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఉదారత చాటుకున్న పఠాన్‌చెరు శాసనసభ్యులు జిఎంఆర్

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జిన్నారం మండలం కొర్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయానికి గతంలో 26 లక్షల రూపాయల సొంత నిధులు అందించగా.. మిగిలిన పనుల కోసం మంగళవారం మరో రెండు లక్షల రూపాయలు అందించారు. అదే విధంగా.. జిన్నారంలో నిర్మిస్తున్న శివాజీ స్టేడియం బోర్డ్ ఏర్పాటు కోసం 37 వేల రూపాయలు, జిన్నారం పరిధిలోని ఎస్సీ గురుకుల పాఠశాలలో మంచి నీటి పైపులైన్లు, ఎర్తింగ్ పనుల కోసం 90 వేల రూపాయలను అందించారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు జనార్ధన్, శివరాజ్, ఆంజనేయుల సమక్షంలో సంబంధిత ప్రతినిధులకు డబ్బులను అందజేశారు.

## భీక్యతండాలో ఘనంగా సీత్లా వేడుక



**కారేపల్లి, నవభూమి, జూలై1:** కారేపల్లి అప్పాయిగూడెం పంచాయతీ బీక్యతండాలో మంగళవారం సీత్లా(దాటోడీ) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాడిపంటల సమృద్ధికి బంజార గిరిజనులు ఈ దాటోడి వేడుకను నిర్వహించటం ఆనవాయితీ. గిరిజనుల్కైన లంబాడీలు (బంజారాలు) పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ దేవత కాపాడుతుందని బంజారాల నమ్మకం. ఆషాఢమాసంలో మంగళవారా లలో ఈ పండుగను జరుపుతారు. తండాల సరిహద్దులో (పొలిమేరల) సీత్ల భవానీని ప్రతిష్టిస్తారు. పురుషులంతా కోళ్లు, మేకలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ, మహిళలు బోనాలు ఎత్తుకుని నఅత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళు ,, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్ల మేకలను బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అందుకనే దీనిని దాటోడీ అని అంటారు

## టూ టౌన్ సీఐకి ఘన సన్మానం



**రుద్రంపూర్ జులై 1 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పరిధిలో గల టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సీఐ రమేష్ బదిలీ అయిన పిమ్మట సీఐ ప్రతాప్ వరంగల్ మట్వాడ నందు సీఐ గా సేవలను అందించి తదనంతరం ఐజి రిపోర్ట్ నుంచి నేరుగా టూ టౌన్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. సిఐగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు చార్జ్ తీసుకున్నారు. నవభూమి ప్రతినిధి భూక్య ప్రేమ్ కుమార్ నాయక్, ఐబీఎన్ ఛానెల్ సీఈఓ ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిసి చాలువాతో సత్కరించారు. సిఐ గా చార్జ్ తీసుకున్న మరుక్షణం నుంచి ప్రతి నిమిషం ప్రజల పక్షం లాగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన సేవలను అందిస్తున్నారు. అంతేకాకుండా టూ టౌన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లను, దొంగలను, ప్రజల అశాంతికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ కొట్లాటలలో, భూతగాదాలలో అనవసరమైనటువంటి జోక్యం చేసుకోకూడదని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైనటువంటి చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ అనునిత్యం అనుమానాస్పద వ్యక్తులపై నిగా ను పెంచారు. రాబోయే స్థానిక ఎలక్షన్లలో కూడా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఇప్పటినుంచే ప్రారంభించారు. సీఐ ప్రతాప్ ని చూసి దొంగలకు రౌడీషీటర్లకు, కొట్లాటలకు భూ కబ్జాలకు పాల్పడేవారు, పేకాట రాయుళ్లు, కొంతమంది రాజకీయ నాయకుల వెన్నుల్లో వణుకు పుట్టిస్తున్నారు

## అనుమతి లేని విల్లాస్‌లను ధ్వంసం చేసిన మున్సిపల్ అధికారులు


**రాజేంద్రనగర్ నియోజకవర్గం నవభూమి ప్రతినిధి–** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చిత్రపురి కాలనీలో అనుమతులు లేని విల్లాసులపై మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాల విల్లాసులను నీలమట్టం చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి సంతోషి సింగ్ అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ సూచన మేరకు అనుమతులు లేని విల్లాలు నిర్మిస్తే కూల్చివేతలు జరుగుతాయని హెచ్చరించారు



# ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

■ వైద్య అధికారులను ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అశ్వాపురం జులై 1 నవభూమి:** అశ్వాపురం మండలంలోని వైద్య అధికారులను డాక్టర్స్ డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ మనల్ని సృష్టించింది కంటికి కనపడని ఆ దేవుడైతే, మనకు ప్రాణం పోసేది మాత్రం కాపాడేది వైద్యులేనని వారినే ప్రతి ఒక్కరు దేవుళ్ళుగా భావిస్తారని మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా అశ్వాపురం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఉద్యోగి కైనా, ఏ వ్యక్తి కైనా వారు చేస్తున్న పనిలో ఒక రోజు సెలవు ఉంటుంది కానీ వైద్య వృత్తి నిర్వహించే వారికి ఎప్పటికీ కూడా సెలవు అనేది ఉండదని నిరంతరం ప్రాణాలు పోయడానికి మాత్రమే వైద్యులు కృషి చేస్తారని, వారిని అందరూ దేవుళ్ళుగా భావిస్తారని అన్నారు. మండలంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్యం పట్ల ఎంతో మందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన సందర్భాలు ఉన్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వారు అందిస్తున్న వైద్య సేవలు ఎనలేనివని అదేవిధంగా ఉద్యోగులకు వారు చేస్తున్న వైద్య సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, ఎస్కే మోసిన్, గొల్లపల్లి నరేష్ కుమార్, దారావత్ హర్ష నాయక్, వేముల విజయ్, కుంజ జాను, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

# నిత్యం ప్రజా సేవలో ప్రముఖ వైద్యులు

■ జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సన్మానాలు











**ఇల్లెందు జులై 1 నవభూమి ప్రతినిధి:** నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ జి..రవిబాబుకి హైదరాబాదులో లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా సీనియర్ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా బెస్ట్ డాక్టర్ అవార్డు ప్రదానం చేశారు. అదే క్రమంలో పూర్తి ఏజెన్సీ ప్రాంతంలో అటు ప్రభుత్వ వైద్యశాలలలో, ఇల్లందు పట్టణంలో ప్రైవేటు వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తున్న పలువురు డాక్టర్లకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మరియు ఆయా వైద్యశాలల సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్ డే సందర్భంగా శాలవులతో సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మరియు ప్రముఖ శ్రీనివాస పిల్లల వైద్యశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో కేక్ కట్ చేశారు. పట్టణంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కల్పన, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ మాధురి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సింధు, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ సాయి చరిష్మా , డాక్టర్ సంఘవి, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ హర్షవర్ధన్, ఈఎన్టి డాక్టర్ తేజ, ఆరోగ్య వైద్యశాలలో డాక్టర్ రేవంత్ కు, రేడియాలజిస్ట్ డాక్టర్ బావ్ సింగ్, ప్రముఖ ఎండి డాక్టర్ రామ్ నివాస్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు జి.మోతిలాల్, డాక్టర్ కవిత, ఇంకా ప్రముఖ ప్రభుత్వ వైద్యులకు జాతీయ వైద్య దినోత్సవ సందర్భంగా శానాలతో సన్మానించి మెమొంటోళ్లు అందజేశారు. పలు ప్రాంతాలలో కేక్ కట్ చేశారు...

# తెలంగాణా సాహిత్య గ్రంధ సూచిలో ప్రభాకరాచార్యుల రచనలు



**అశ్వారావుపేట టౌన్ జూలై 1 నవభూమి:** తెలంగాణా సాహిత్య అకాడమి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన తెలంగాణా సాహిత్య గ్రంథ సూచిలో అశ్వారావుపేట కు చెందిన ప్రముఖ సాహితీవేత్త సి.నా.రె అవార్డు గ్రహీత, తెలంగాణా ఉత్తమ సాహితీవేత్త పురస్కార గ్రహీత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు వ్రాసిన గ్రంధాలకు స్థానం లభించింది. ప్రభాకరాచార్యులు రాసిన శతక సాహిత్యంలో మణిపూస కాళికాంబాసప్తశతి, రాతిపూలవనం, స్వచ్ఛతైవజయతే, బాపూజీ,నిజానికి, అడ్డం తిరిగిన ఆదర్శాలు వంటి గ్రంథాల వివరాలను పొందుపర్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ అధ్యాపకులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు పర్యవేక్షణలో అటెటం దత్తయ్య సంపాదకత్వంలో ఈ గ్రంథ సూచి వెలువడింది. ఈమేరకు సోమవారం హైదరాబాద్ లో తెలంగాణా సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి నుండి ఈగ్రంధాన్ని ప్రభాకరాచార్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా బాలాచారి మాట్లాడుతూ ప్రభాకరాచార్యులు రచనలు సమాజాన్ని ఆలోచింపచేసేవిగా ఉంటాయని గ్రంధసూచిలో వీటి వివరాలు పొందుపర్చటం అభినందనీయమని అన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా మొక్కతో శుభాకాంక్షలు



**కొత్తగూడెం జూలై 1 నవభూమి ప్రతినిధి:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయ నేచర్ క్యూర్ సెంటర్ నిర్వాహకులు, నేచురోపతి ప్రాక్టీషనర్, హీలర్. జి. సుగుణారావు కు, మొక్కల ప్రేమికురాలు చిన్నారి నైనికా రజ్వా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారితో పాటు శుభాకాంక్షలు అందజేసినవారిలో మొక్కల ప్రేమికుడు, హరిత దీక్ష వ్యవస్థాపకులు, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, తెలుగు వెలుగు ఛానెల్ అధినేత పూర్ణ చందర్ రావు, ప్రకృతి ఆశ్రమం సభ్యులు దయానంద సాగర్, శోభారాణి లు పాల్గొన్నారు.కాగా..ఇటీవల చిన్నవయసులోనే ప్రకృతి పరిరక్షణలో బాగంగా శుభాశుభ కార్యక్రమాలకు, ప్రత్యేకత కలిగిన రోజులను పురస్కరించుకొని మొక్కలతో శుభాకాంక్షలు, అభినందనలుతెలియ చేస్తున్న చిన్నారి నైనికా రజ్వా ను, ఆమెకు తోడ్పాటు అందిస్తున్న తండ్రి దశరథ్ రాజ్వాలను సుగుణా రావు, పూర్ణచంద్రరావు, రాజశేఖర్ లు అభినందించారు

# మృతి చెందిన కార్మికుల కుటుంబీకులకు తక్షణ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

### 13 మంది మృతి చెందిన కార్మికుల గుర్తింపు

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయం కింద లక్ష రూపాయలు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మంగళవారం అందజేశారు. అగ్ని ప్రమాద ఘటనలో 36 మంది కార్మికులు మృతి చెందగా ఇప్పటివరకు 13 మంది కార్మికులను గుర్తించారు. వారి మృతదేహాలకు పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కార్మికుల కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ తరపున తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు కలెక్టర్ అందజేశారు

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### ■ భవన ర్మాణ కార్మిక సంఘాలు పిలుపు

**బూర్గంపాడు జులై 1 నవభూమి:** సారపాక బిల్డింగ్ అడ్డా దగ్గర గణేష్ గుడి దగ్గర జనరల్ బాడీ మీటింగ్ వరాల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ సలహాదారులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లును తీసుకొచ్చి యజమానికి మేనేజ్మెంట్ కి ఉపయోగపడే విధంగా కార్మికుల్ని బలిపశువులు చెయ్యాలని అందుకు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో కార్మిక రంగాలన్నీ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1996లో కార్మిక చట్టం సాధించుకున్నామని లేబర్ ఇన్సూరెన్స్ తెచ్చుకోవడం జరిగింది అని పోరాటం ఫలితంగా 2009లో కార్మికుల అందరికీ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేర్పించడం కానీ ఈరోజు కార్మికులకి లేబర్ ఇన్సూరెన్స్ బోర్డు లేకుండా ప్రైవేటు వ్యక్తులకి ఒప్ప చెప్పాలని మోడీ సర్కార్ చూస్తుందని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని అందుకు ఈ దేశంలో ఉన్న కార్మికులందరూ జూలై 9న పెద్ద ఎత్తున ఆందోళన పోరాటానికి కార్మికులు ముందుకు రావాలని ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల అందరూ పాల్గొని జయప్రదం చేయాలని



అన్నారు. కార్మికులందరూ దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నారని సీఐటీయూ మండల కన్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. పెయింటర్ యూనియన్ సీఐటీయూ నెంబర్ 69 అధ్యక్షులు ఎస్ శ్రీను, కోశాధికారి మల్లయ్య, సి హెచ్ రమణయ్య, నూనె ఎంకన్న ఇండిపెండెంట్ యూనియన్ నెంబర్ ఈ,1602 కార్యదర్శి కృష్ణార్జు నరావ్ వరాల పూర్ణ, అల్లాడి శ్రీను, పల్లపు శ్రీను, వెంకటయ్య, శివ కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు బి ఉమామహేశ్వర రావు, కార్యదర్శి శ్రీనివాస్, వీరభద్ర చారి, తదితరులు పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### ■ ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం జూలై 1 నవభూమి ప్రతినిధి:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31 వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆపరేషన్ ముస్కాన్-%శ×% అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-%శ×%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-%శ×% నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-%శ×% బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక పి ఆర్ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు.బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసీపీఓ హరి కుమారి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, ఎస్సైలు రమాదేవి, విజయ కుమారి, ఏసోబు, సూర్యం, పాల్గొన్నారు

# వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన ఈవో

**భద్రాచలం జులై 1 నవభూమి ప్రతినిధి:** సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భద్రాచలం. కమిషనర్ ఉత్తర్వులు మేరకు ఈరోజు కార్యాలయం నందు కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రమాదేవి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భవాని రామకృష్ణ, శ్రావణ్ కుమార్, ఈ ఈ రవీంద్రనాథ్, సీసీ శ్రీనివాస్ రెడ్డి, సూపర్డెంట్ కత్తి శ్రీనివాసరావు, అర్చకులు వేద పండితులు. కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా



**కొత్తగూడెం జూలై 1 నవభూమి ప్రతినిధి:** అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం విద్యార్థులతో కలిసి కరపత్రాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు దేశ స్వతంత్రం కోసం అనంతరం విద్యారంగ సమస్యల కోసం నూతన శాస్త్రీయ విద్య విధానం కోసం, చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అలుపెరుగని పోరాటాలు చేస్తూ వచ్చిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని ,1936 నుండి దేశ స్వతంత్రం కోసం చురుకైన పాత్ర వహించి స్వతంత్రం అనంతరం ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కలిగినటువంటి చదువును కల్పించాలని ఉద్యమాలు నిర్మించిన సంఘం ఏఐఎస్ఎఫ్ సంఘం అని వారు అన్నారు ఈనెల జూలై మూడవ తారీకు పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు నిర్వహించుకుంటున్న అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని, అన్ని మండలాల నుండి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అజిత్, కొత్తగూడం పట్టణ కార్యదర్శి రణధీర్, కమల్, శివ, విజయ్ కాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి: పాండవుల రామనాథం



**బూర్గంపాడు జులై 1 నవభూమి:** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఎంపీ బంజర్ పిహెచ్సి సీలో డాక్టర్ లక్ష్మీ సాహితి కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథ మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాల త్యాగాల సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోర్డ్ గా తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి వాటి అమలుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, ఈ లేబర్ కోడ్ లు అమలు జరిగితే కార్మిక వర్గాలకు సంఘాలకు ఆశ వర్కర్లకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, ఈ నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని అని డిమాండ్ చేశారు. ఆశాలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఆశాలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు 20 రోజులు క్యాజువల్ మెడికల్ సెలవులు సీనియార్టీని బట్టి ఆశలను ఏఎన్ఎంలుగా గుర్తించాలి విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి విధుల నిర్వహణ కోసం స్కూటర్ దానికి అయ్యే పెట్రోల్ ఖర్చు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం బుచ్చమ్మ, బి సుగుణ, శ్రీలత, పి ప్రమీల, వి నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

# సిగాచి పరిశ్రమపై కేసు నమోదు

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనపై కేసు నమోదు అయింది. ఈ ప్రమాదంలో సుమారు 40 మందికి పైగా కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో బిఎన్ఎస్ 105, 110, 117 సెక్షన్ల కింద కేసు నమోదు అయింది

# కార్మికుల, ఆర్టిజన్స్‌ల అపరిష్కృత సమస్యలపై

# టీజీ ట్రాన్స్‌కో అధికారులతో టిఆర్వికెఎస్ చర్చలు



**పాల్వంచ జులై 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల, ఆర్టిజన్స్ ల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం పై మంగళవారం టీజీ ట్రాన్స్కో ఆహ్వానం మేరకు టిఆర్వికెఎస్ సంఘ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు కెవి జాన్సన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టీజీ ట్రాన్స్కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్టు టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ తెలిపారు. అంతే కాకుండా ఆర్టిజన్ సమస్యల పరిష్కారం కొరకు ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించుకొని వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్పీడిసిఎల్ కంపెనీ కార్యదర్శి కరెంట్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీ ట్రాన్స్కో అధ్యక్షులు ఎం దేవేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు, రాసూరి శ్రీనివాస్, టీజీ జెన్కో కంపెనీ అధ్యక్షులు ఈ రఘూత్తం, ట్రాన్స్కో కంపెనీ కార్యదర్శి పి రాములు, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ముత్యాల రాంబాబు, జెన్కో అసిస్టెంట్ సెక్రటరీస్ ఎం ప్రేమ్ కుమార్, వాసు, వైటిపిఎస్ రీజనల్ కార్యదర్శి నాదెళ్ల రవికుమార్, పోచంపాడు రీజినల్ కార్యదర్శి శ్రీనివాస్, ఎస్పీడిసిఎల్ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు శంకర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

## ■ పౌర సన్మానంలో పాల్వంచ డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి







**పాల్వంచ జులై 1 నవభూమి ప్రతినిది:** ప్రభుత్వ ఉద్యోగులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన భుక్యా శంకర్ ను ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహించాలని స్థానిక ఫారెస్ట్ డివిజన్ అధికారి దామోదర్ రెడ్డి అన్నారు. శంకర్ గత 37 సంవత్సరాల పాటు అటవీశాఖలో వివిధ హోదాల్లో సేవలందించి సోమవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం పాల్వంచ అటవీ శాఖ సమావేశ మందిరంలో శంకర్ మిత్రులు ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమంలో దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శంకర్ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసే వారనీ, అధికారుల పట్ల వినయ విధేయతలతో మెలిగిన తీరు ప్రశంసనీయమని పేర్కొంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ జర్నలిస్టు లోగాని శ్రీనివాస్, శనగ రామచందర్ లు అభినందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ మిత్రుల సమక్షంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో డీ.సీ.యమ్.యస్ మాజీ చైర్మన్, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సాదం రామకృష్ణ, రేంజర్ సురేష్, డీ.ఆర్.ఓ క్రాంతి, పంచాయతీ రాజ్ డీఈ రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకుడు చంద్ర శేఖర్ (చందు), పాల్వంచ పట్టణ ప్రముఖులు మహిపతి రామలింగం, తాండ్ర రాంబాబు, బరగడి దేవదానం, జలసూత్రం భాస్కర్ రావు, కనగాల అనంతరాములు, మచ్చా శ్రీనివాసరావు, నరసింహ కుమార్, శివ ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ జీఎం శనగ వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, జూపూడి ప్రభాకరరావు, గంధం నర్సింహారావు, గంధం యాదగిరి, వేమారెడ్డి, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్బురాం, జర్నలిస్టులు గుమ్మడివెల్లి నర్సింహారావు, తోట శ్రీను, పోటు పుల్లారావు, జీవీ రత్నం, దాసు, మస్నా శ్రీను, బర్ల వెంకట్రావ్, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, రేగళ్ల శ్రీను, సాంబయ్య, వాసుమళ్ల సుందర్ రావు, తాళ్లూరి సత్యనారాయణ, ఇజ్జగాని రవి గౌడ్, చంద్ర రవి, ముడిక శ్రీను, గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, బాలు నాయక్, డిష్ నాయుడు, దొప్పలపూడి సురేష్, డాక్టర్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారందరు శంకర్ ను పూల మాలలు, శాలు వాలు కప్పి్జ్ఞపికలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు

# ప్రభుత్వ వైద్యుల సేవలు అభినందనీయం



గార్ల, నవభూమి, జూలై 1: ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువ చేయడంలో వైద్యుల పాత్ర కీలకమని వారి కృషితోనే ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందుతుందని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కె. శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి ఎ. సత్యవతి లు అన్నారు.డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సిపిఎం అధ్వర్యంలో గార్ల సిహెచ్ సి ఆస్పత్రిలో వైద్యులైన హన్మంతరావు,అన్నపూర్ణ, సాయి లక్ష్మి లను శాలువా లు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ వైద్యాన్ని మరింతగా ప్రజలకు చేరువగా చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎ.రామకృష్ణ, ఎస్.నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జులై 9,10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు



■ కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం జూలై 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం,నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు,కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు. ప్రత్యేకంగా 5,15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# పేద ప్రజలపై మైక్రో ఫైనాన్స్‌ల వేధింపులు ఆపండి

■ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య



**జూలూరుపాడు,జూలై 01 (నవభూమి ప్రతినిధి)–** గ్రామీణ ప్రాంతాల్లో చాప కింద నీరులా విస్తరిస్తూ నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్న మైక్రో ఫైనాన్స్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన జరగనున్న జాతీయ స్థాయి సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ జరిగిన సన్నాహక సమావేశం మంగళవారం మండల కేంద్రంలోని ఒక వేడుకల మందిరంలో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ సంస్థలు డబ్బులు కట్టమని ఇబ్బందులకు గురి చేస్తే గ్రామాల్లో అడ్డుకుంటామని హెచ్చరించారు.అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ పేదల రక్తం తాగుతున్నారని కిస్తీలు కట్టకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నిరుపేదలను బెదిరిస్తున్నారని వారిని గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జులై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి నాగుల్ మీరా,ఏఐటియూసీ నాయకులు గుడిమెట్ల సీతయ్య,చాంద్ పాషా,వల్లమల్ల సామేలు, నిమ్మటూరి లచ్చయ్య,పానుగంటి మహేష్, గార్లపాటి వీరభద్రం,బాపట్ల పూర్ణ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు

# దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం

■ వైద్యుల్ని సన్మానించిన ఎస్‌కేటి గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు







**అశ్వాపురం జూలై 1 నవభూమి:** మనల్ని సృష్టించింది కంటికి కనపడని ఆ దేవుడైతే, మనకు ప్రాణం పోసేది మాత్రం కనపడే వైద్యులేనని, వారినే ప్రతి ఒక్కరు దేవుళ్ళుగా భావిస్తారని ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వర రావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను భారజల కర్మాగారంలో వైద్యులను పుష్ప గుచ్చాలను, జ్ఞాపికను అందజేసి శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగి కైనా, ఏ వ్యక్తి కైనా వారు చేస్తున్న పనిలో ఒక రోజు సెలవు ఉంటుంది కానీ వైద్య వృత్తి నిర్వహించే వారికి ఎప్పటికీ కూడా సెలవు అనేది ఉండదని, నిరంతరం ప్రాణాలు పోయడానికి మాత్రమే వైద్యులు కృషి చేస్తారని, వారిని అందరూ దేవుళ్ళుగా భావిస్తారని అన్నారు. ఆ ఉద్దేశంతోనే మండలంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్యం పట్ల ఎంతో మందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన సందర్భాలు ఉన్నాయని ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వారు అందిస్తున్న వైద్య సేవలు ఎనలేనివని అదేవిధంగా భారజల కర్మగార ఆసుపత్రి నందు కూడా ఉద్యోగులకు వారు చేస్తున్న వైద్య సేవలు మరువలేనివి అని అన్నారు. అశ్వాపురం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఈ సీజనల్ వ్యాధుల పట్ల సాధ్యమైనంత వరకు భారజల కర్మాగారం తరపున కూడా వైద్య సేవలు అందించాలని ఎస్కేటి గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు అడుగగా వారు సానుకూలంగా స్పందించి మన మండలంలోని గిరిజన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తామని వారు అనడం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం మండల ప్రభుత్వ ఆసుపత్రి , భారజల కర్మాగార ఆసుపత్రి నందు వైద్యం అందిస్తున్న వైద్యులను శాలువాల తో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయకుమార్, మదన్మోహన్, సంకీర్తన, శివకుమార్, చంద్రిక రెడ్డి, ప్రగతి, బి ఆర్ ఎస్ మాజీ మండలాధ్యక్షులు, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ, బాలజల ఉద్యోగులు వెంకటేశ్వర్లు, కొర్లకుంట రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ఘన సన్మానం



**భద్రాచలం జులై 1 నవభూమి ప్రతినిధి:** డాక్టర్స్ డే ను పురస్కరించుకొని ఒక డాక్టర్ గా నియోజకవర్గంలో రోగులకు ఎనలేని సేవలు అందిస్తూ, మరోపక్క శాసనసభ్యునిగా ప్రతి ఒక్క పేదవాడి సమస్యను తీర్చేందుకు అనునిత్యం శ్రమిస్తున్నటువంటి డాక్టర్ తెల్లం వెంకట్రావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారామచంద్రస్వామి వారి పట్టాభిషేక ప్రతిమను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగాతెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ ఏజెన్సీ పేద గిరిజనులకు సేవ చేయటం ఆనందంగా ఉందని. భద్రాచలం డివిజన్ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఈ డివిజన్ అభివృద్ధికి కృషి చేసేందుకు నాకు అవకాశం ఇచ్చారని, ఎంతో బిజీగా ఉన్నా కూడా రోగులకు అందుబాటులో ఉంటానని ఓ డాక్టర్ గా నా ధర్మాన్ని నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, అరికెల తిరుపతిరావు, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఓబీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, మాగపు రాజు, ఆర్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, బంబోతుల రాజీవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకటరమణ, భీమవరపు వెంకట్ రెడ్డి, చిట్టిబాబు దొర, గూడపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలోవిపత్తుల నివారణ కమిటీ సభ్యుల పరిశీలన




**ఎర్రుపాలెం, నవభూమి, జులై 1 :** ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కొనసాగుతుండటం తో వరద ముంపుకుగురయ్యే పలు గ్రామా లను మండల విపత్తుల నివారణ కమిటీ సభ్యులు తాసిల్దార్ మన్నె ఉషా శారద ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించి పరిశీలించారు.గత సంవత్సరం జరిగిన విపత్తు నష్టాలను పునరావృత్తం కాకుండా నివారించేందుకు విపత్తులకు గురయ్యే ప్రదేశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలకు ఆయా గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేందర్, ఏవో సాయి శివ,ఇరిగేషన్,ఆర్ అండ్ బి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మండల నాయకులు

**శామీర్‌పేట, జులై 01 (నవభూమి ప్రతినిధి) :** రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు రాంచందర్ రావును బిజెపి మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు రాంచందర్ రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# భీమవరం పాఠశాలను సందర్శించిన డిప్యూటీ సీఈవో నాగ పద్మజ



**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 1:** మండల పరిధిలోని భీమవరం ఉన్నత పాఠశాలను మంగళవారండిప్యూటీ సీఈవో నాగ పద్మ జ,జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత లు సందర్శించారు.పాఠశాల వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పల్లె ప్రకృతివనం గ్రామం బయటకు తర లింపుపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ ఎంపీడీవో కార్యాలయంను సందర్శించి సిబ్బందితో పలు సమస్యల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేందర్,ఎంపీఓ శ్రీలక్ష్మి,మధిర మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపర్డెంట్ దేవి ప్రసాద్,సీనియర్ అసిస్టెంట్ భాగం వేణు,ఏపీవో నాగరాజు, కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. బిబి భీమవరం హరిజనవాడ పేరును విద్యానగర్ గా ప్రకటిస్తూ ప్రభుత్వం గెజిటెడ్ జారీ చేసిందని ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు.ఇకపై గ్రామానికి సంబంధించి జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు విద్యానగర్ పేరుతో జరుగుతాయని ఎంపీడీవో తెలియజేశారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

### వైద్యులకు సన్మానం

### వైద్యుల సేవలు మరువలేనివి





**కల్లూరు, నవభూమి, జూలై 1:** కల్లూరులో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ మాధవిని శాలువాతో ఆర్యవైశ్య నాయకులు ఘనంగా సన్మానించారు. మండలంలో వైద్యులు మాధవి రోగులకు తనదైన శైలిలో వైద్య సేవలు అందిస్తూ, మండల ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్నారని అన్నారు. వ్యక్తిగత జీవితాలకు, సమాజానికి వైద్యులు చేసిన కృషిని గుర్తించడానికి జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అచ్యుతరావు, రాయల మురళి పలువురు నాయకులు ఉన్నారు. ఆసుపత్రి యాజమాన్యం దాసరి విజయ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది హరి తదితరులు ఉన్నా

## మేము సైతం మిత్రమండలి ఆధ్వర్యంలో

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం









**మణుగూరు జులై 1 నవభూమి ప్రతినిధి:** మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రభ రెండు తెలుగు రాష్ట్రాల చీఫ్ జనరల్ మేనేజర్ పసునూరి భాస్కర్ ఆదేశాల మేరకు పట్టణంలోని వేణు రెస్టారెంట్ మినీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జాతీయ వైద్యుల దినోత్సవానికి ముఖ్య అతిథులుగా మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, సిఐ పాటి నాగబాబు, సివిల్ సప్లయ్ డిటి శివకుమార్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేముసైతం మిత్రమండలి ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతీయ విపత్కర పరిస్థితుల్లో కరోనా బారిన పడి ఎందరో ఇబ్బందులకు గురికాగా సేవలందించాలనే సంకల్పంతో వ్యవస్థాపకులు పసునూరి భాస్కర్ ట్రస్టు ఏర్పాటు చేయడం సంతో షదాయకమన్నారు. నాటి నుండి నేటి వరకు చేపట్టిన సేవలన్నీ ఏజెన్సీ ప్రాంతంలోని ఎందరో నిర్భాగ్యులకు అండగా నిలిచాయన్నారు. ఆపన్నహస్తం కోరే ప్రతీ ఒక్కరికి చేయూతనందివ్వడం అత్యవసర వైద్య సేవల కోసం రోగులకు అండగా నిలిచి సుదూర ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్ సేవలను కొనసాగిస్తున్నారన్నారు. వ్యయప్రయాసాలకోర్చి సేవలందిస్తూ మేముసైతం విత్రమండలి తన ప్రతిష్ఠతను పెంచుకుంటోందన్నారు. వైద్యో నారాయణ హరి అన్న సూక్తిని మరువకుండా పట్టణంలోని ప్రైవేట్ వైద్యులను, ప్రభుత్వ వైద్యులను సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. మేముసైతం మిత్రమండలి ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి దోసపాటి నాగేశ్వరరావు. మార్తి శ్రీనివాసరావు, రంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, డాక్టర్ మధుసూదన్ రావు. డాక్టర్ జయశ్రీ, డాక్టర్ శశిధర్, పిల్లల డాక్టర్ బాలకృష్ణ, బుడగం రామకృష్ణ వీరశేఖర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంఓలు డాక్టర్ మార్తి సాయి మోహన్, డాక్టర్ గౌరీ ప్రసాద్. ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ సంజీవరావులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం అతిథులను మేముసైతం మిత్రమండలి ట్రస్ట్ సభ్యులు పూలమాలలు. శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి రామారావు, మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బేతంచెర్ల వెంకటేశ్వరరావు, తోట అరవింద్. ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్, గోద్రెజ్ రమణ, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్టు సభ్యులు పి జగన్ మోహన్, చిందుకూరి రామారావు. మెడికల్ షాప్ సురేష్. తమ్మి శెట్టి వాసు, రోడ్డ సైదులు, సనప భరత్, ఆటో బాలయ్య, వినీల్, పూజారి, చందు తదితరులు పాల్గొన్నారు..

# అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు

- ఏజెన్సీ వాసులకు వైద్య సేవలు అమోఘం
- ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**బూర్గంపాడు జులై 1 నవభూమి:** నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించి సంపూర్ణ ఆరోగ్యం అందరికీ ఉండాలని లక్ష్యంతో వైద్యులు వారి సేవలు అందించడం అభినందదాయకమని, అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తున్నారని మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జమలారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్యశాల అందించడం ఎంతో కష్టతరమైనప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని అన్నారు. తమ ఆరోగ్యాన్ని పక్కనపెట్టి నిత్యం ప్రజల ఆరోగ్యంగా ఉండాలని పరితపిస్తూ ఎండలు, వానలు, చలి అన్ని కాలంలో వైద్య రంగాన్ని సేవా రంగంగా మార్చుకొని ఉద్యోగం చేస్తున్న వైద్యులకు ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపాలన్నారు. బంజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ సాహితి సేవలు మరువలేమన్నారు. డాక్టర్ చదువుకొని మొట్టమొదటిగా మోరంపల్లి బంజరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన ఉద్యోగాన్ని ప్రారంభించడం ప్రారంభించిన ఆరంభంలోనే ప్రజలకు, రోగులకు, తన తోటి సిబ్బందిని సమన్వయం చేసుకొని మండలంలో వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. సీజన్ కాలం ఆసన్నం కావడంతో వైద్య రంగానికి తాము అండగా నిలబడతామని వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచే విధంగా తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సమన్వయంతో



ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా వైద్య సేవలు అందించడం అలాంటి వృత్తిలో ఉన్నవారికి చేయూత ట్రస్ట్ సన్మాన కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ప్రధానంగా నిరుపేద కుటుంబంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు వారి ఆరోగ్య దృష్ట్యా ఆర్థిక సహాయం అందించడానికి ముందుగా వైద్య రంగాన్ని ఎంచుకొని ఆ తర్వాత విద్య రంగాన్ని ఎంచుకున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలు వారు చేయటం హర్షించదగ్గ విషయం అన్నారు. మండలానికి తాను వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కే. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, సభ్యులు శనగ మల్లేశ్వరరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, ఆయుర్వేద డాక్టర్ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి భవాని, హెచ్ వీలు రమణ, వెంకట నరసమ్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అశ్వాపురం స్టార్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం



**అశ్వాపురం జులై 1 నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ మంగళవారం జులై 1వ తేదీ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా అశ్వాపురం స్టార్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల అశ్వాపురం డాక్టర్ సంకీర్తన, డాక్టర్ శివ గ్రామీణ వైద్యులు బోళ్ల సత్యనారాయణని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు వైద్యో నారాయణో హరి అనే సూక్తిని నిజం చేస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తున్న వైద్యులను ప్రెసిడెంట్ నల్ల గట్ల సత్య ప్రకాష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ సంకీర్తన డాక్టర్ శివ మాట్లాడుతూ అశ్వాపురం క్లబ్ ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దొడ్డ రమేష్, ట్రెజరర్ ఎన్ ప్రశాంత్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నంబూరు వెంకన్న, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాయినాథ్, జిఎల్టి కోఆర్డినేటర్ గుర్రం నాగేశ్వరరావు, లయన్ వసంత్, జగ్గారం సర్పంచ్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రఖ్యాత ఇంద్రజాలికుడు రచయిత వ్యక్తిత్వ వికాసం నిపుణుడు మానసిక వైద్యుడు, డాక్టర్ బి బి పట్టాభిరామ్ మృతి పట్ల ముఖ్యమంత్రి సంతాపం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 1:** ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మానసిక వైద్యుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఇంద్రజాల విద్య ద్వారా మూఢ నమ్మకాల నుంచి ప్రజలను జాగృతం చేయడంలో పట్టాభిరామ్ ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. తన ఇంద్రజాల విద్య ద్వారా అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేసిన పట్టాభిరామ్ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. పట్టాభిరామ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన రాజేష్ కుటుంబానికి
# రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### ■ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్

**కొత్తగూడెం జులై 1 నవభూమి జిల్లా బ్యూరో:** సమగ్రశిక్ష లో ఎన్నో ఏళ్లుగా చాలీ చాలని జీతాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ తక్షణమే మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ప్రమాదవశాత్తు ఉద్యోగం చేస్తూనే మరణించిన కుటుంబ సభ్యులకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కార్యాలయంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న బత్తుల రాజేష్ కార్యాలయ విధులకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు మహీంద్రా ట్రాలి గుద్దడంతో చనిపోయారని, రాజేష్ నిరుపేద వ్యక్తి అని, కుటుంబానికి ఎటువంటి ఆసరా లేదని, ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె చేస్తున్న కాలంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, ఏదైతే త్రిసభ్య కమిటీకి అన్ని వివరాలు అందజేస్తామని చెప్పి ఉన్నారు. ఇప్పటికైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర సంఘాన్ని చర్చలకు పిలిచి వెంటనే సమావేశం ఏర్పాటు చేసి



సమగ్ర శిక్ష ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ అందజేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమాదంలో మరణించిన ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులను జిల్లా శాఖ పక్షాన పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బట్టు చందు, సలహాదారులు వనమా సురేష్, కిరణ్ మై, శ్రావణి, అన్ని మండలాల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, లక్ష్మీదేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి బి కృష్ణయ్య, దమ్మపేట మండల విద్యాశాఖ అధికారిని కే లక్ష్మి, హెడ్మాస్టర్ శ్రీనివాస్, లక్ష్మీదేవిపల్లి మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఘనంగా డాక్టర్స్ డే






**కొత్తగూడెం జూల్కై 1 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో మంగళవారం జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం 1991 నుండి ప్రతి ఏడాది జులై 1వ తేదీ ని డాక్టర్స్ డే గా జరుపుకుంటున్నామని తెలిపారు. వైద్యో నారాయణో హరి అన్నది భారతీయ సంస్కృతి అని, ప్రాణం పోసేది బ్రహ్మ అయితే.. పునర్జన్మ నిచ్చేది వైద్యులు.. అని అన్నారు. సింగరేణి కార్మికుల,కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సింగరేణి యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం,పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో లో అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరచుకున్నామని, స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని సాధ్యమైనంత మేరకు రిఫరల్స్ ను తగ్గిస్తూ, కార్మికులకు మెరుగైన వైద్యాన్ని మన దగ్గరే అంధించాలని తెలిపారు. మందుల కొరతను లేకుండా చూస్తున్నామని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్లు అందరూ పతిజ్ఞ చేశారు.అనంతరం ఉత్తమ సేవలందించిన డాక్టర్స్ మాలతి,టి ఆనంద్ సుధాకర్,ఆర్.కృష్ణ మూర్తి, హనుమంత రావు, జేఏ.రవి కుమార్, ఎస్.శ్రీనివాస రెడ్డికు ప్రశంషా పత్రాలను అందజేశారు. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు అందరూ కలిసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసిఎంఓ లు ఎం.ఉష, జి.సునీల, గైనకాలజిస్ట్ మాలతి, డివై.పిఎం పి బొశ్వంత్ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**(1 వ పేజీ తరువాయి)** విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.







# మల్కాజిగిరి సర్దార్ పటేల్ నగర్ నాలాలపై స్లాబ్ వెయ్యొద్దని స్థానికుల డిమాండ్

### మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో డీసీని కలిసి విజ్ఞప్తి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ స్ట్రీట్ నెంబర్ రెండు లో నాలా పై పైకప్పు (స్లాబ్) తొలగించి మళ్లీ నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు (స్లాబ్) నిర్మిస్తున్నారని ఈ విధంగా నిర్మాణం జరిగితే వర్షాకాలంలో వరద నీటి నీటి ప్రవాహం పెరిగి కాలనీ లోని స్ట్రీట్ నెంబర్ 1,2 %ഒ% 3 లో ఉన్న ఇళ్లలోకి నాలా నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించి కాలనీలను ముంచేస్తుంది అని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి సర్దార్ పటేల్ నగర్ నాలా పై స్లాబ్ వెయ్యొద్దని డిమాండ్ చేస్తూ మంగళవారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎం జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు తరలివెళ్లి మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి రాజును కలిసి పరిస్థితిని వివరించారు ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ స్థానిక పరిస్థితులు ప్రజల అభిప్రాయం మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కమల్, శ్రీధర్ రెడ్డి, జాకబ్, జలాల్ భాయ్,శ్రీకాంత్, నీలం సతీష్,విశ్వనాథం, బాబన్న , ఇర్ఫాన్,జమాల్ , మధు స్వాతి, పుష్పమ్మ , అనిత, నరసమ్మ, ఏమీనా , లలిత, అనురాధ, పద్మ, బుజ్జి, రాణి, మణియమ్మ , స్వరూప, స్వప్న, మధు, ముంతాజ్,జయమ్మ,, లేఖ,అనురాధ,శిల్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్

### ఆమె నుంచి రూ.30,000 నగదు, బాధితుడి మ్యుటేషన్ ఫైల్‌ను స్వాధీనం చేసుకున్న ఏసి1బి అధికారులు



**కూకట్‌పల్లి, జూలై 1(నవభూమి ప్రతినిధి) :** ఆస్తి మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటుండగా ఓ మహిళా ప్రభుత్వాధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఘటన కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని మూసాపేట సర్కిల్‌లో చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం, ఓ వ్యక్తి తన ఆస్తికి మ్యుటేషన్ చేయించుకోవాలని మూసాపేట సర్కిల్ ఆస్తి పన్ను విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ సునీతను ఇటీవల సంప్రదించాడు. దీంతో సునీత, సంబంధిత పత్రాలు ఇవ్వాలంటే రూ.80,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసింది. బాధితుడు బ్రతిమిలాడినా కనీసం రూ.30,000 ఇవ్వాలని అంగీకరించి, తక్కువ మొత్తానికి ఒప్పుకోవడమే లేదని తెగేసి చెప్పిందని అధికారులు తెలిపారు. ఆమె వేధింపులకు వేగలేక బాధితుడు వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాడు. అధికారులు జాగ్రత్తగా ట్రాప్ ఏర్పాటు చేసి, ఈ రోజు మధ్యాహ్నం బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా సునీతను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె నుంచి రూ.30,000 నగదు, బాధితుడి మ్యుటేషన్ ఫైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు

# ఆగిపోయిన మోడల్ ఇందిరమ్మ నిర్మాణం పనులు



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 01-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆయా గ్రామాల్లో శరవేగంగా పనులు జరుగుతుంటే మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులు నిలిచిపోయాయి. వివరాల్లోకెళితే మొట్టమొదటిగా మోడల్ ఇందిరమ్మ గృహాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పాలేరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు తిరుమలాయపాలెం మండలంలో మండల ప్రజాపరిషత్ ఆవరణంలో ఇట్టి మోడల్ గృహానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణాన్ని చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు అప్పజెప్పగా వారు కాంట్రాక్టర్కు ఇంటి నిర్మాణం చేపట్టాలని ఇవ్వడంతో అట్టి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ఇప్పటివరకు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికాలేదు కానీ దాని పక్కనే ప్రారంభోత్సవానికి శిలాఫలకం గద్దె కూడా నిర్మించారు కానీ అసలు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు ఆగిపోవడంతో ప్రారంభోత్సవానికి నిర్మించిన గద్దె దర్శనమిస్తుంది అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు కానీ మొదటి విడత మండలానికి 800 పైచిలుకు ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా 600కు పైగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుంది రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పాలేరులో తిరుమలాయపాలెం మండలం ఇందిరమ్మ లబ్ధిదారులు ఉత్సాహంగా ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారు డ్వాక్రా సంఘాల ద్వారా ముందస్తుగా రుణం పొంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని చేస్తున్నారు ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు నిత్యం ఇండ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు అందజేస్తూ ఇందిరమ్మ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు కానీ మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహం పనులు నిలిచిపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీరును వివరణ కోరగా మేము ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతున్నామని సదర్ కాంట్రాక్టర్ వచ్చి పనులు పూర్తి చేస్తాడని తెలిపారు

# ఫార్మా కార్మికుల మరణాలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### ■ టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్



**సత్తుపల్లి, నవభూమి, జూలై 1 :** సిగాచి ఫార్మా కంపెనీలో మరణాలకు కారణమైనటువంటి కంపెనీ యాజమాన్యాన్ని, సంబంధిత అధికార యంత్రాంగాన్ని కఠినంగా శిక్షించాలని టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో , తెలంగాణలో ఎప్పుడు జరగని తీవ్రస్థాయిలో సిగాచి ఫార్మాలో మారణ హోమం జరిగిందన్నారు. ఈ మారణ హోమాన్ని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండిస్తోందన్నారు . మరణాల సంఖ్య పెరుగుతున్నా ఇప్పటివరకు మరణించిన కార్మికులకు జోహార్లు తెలియజేస్తున్నామన్నారు. ఈ మారణాలకు ఫార్మా యాజమాన్యం, ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని శరత్ డిమాండ్ చేశారు. ప్రమాదాలు, మరణాలు జరిగినప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులు సందర్శించి హామీలు ఇవ్వటం పరిపాటిగా మారిందని విమర్శించారు. శాశ్వత పరిష్కార మార్గాలు కనుగొనటం లేదన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షించకపోవడం కూడా ఇటువంటి మరణ హోమాలకు అంతం లేకుండా పోతుందన్నారు. సమస్య తీవ్రత తగ్గిన తర్వాత యధాత స్థితిని కొనసాగించడం పరిపాటిగా మారిందన్నారు. ఇది సరైన వ్యవహారం కాదని స్పష్టం చేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను యజమానులకు అనుకూలంగా మారుస్తూ, లేబర్ అధికారులకు అధికారాలు లేకుండా చేయడాన్ని ఖండించారు. 29 చట్టాలను 4 కోడ్ లుగా మార్చడంతో కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు. కార్మికుడి భద్రత కోసం పరిశ్రమల్లో తనిఖీలు లేకుండా చేశారన్నారు. కార్మిక అధికారులకు తగినన్ని అధికారాలు లేకుండా చేయటం ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. అధికారులకు అధికారాలు మృగ్యం కావడం కార్మికుల శ్రేయస్సు పట్ల ప్రభుత్వాలకు ఉన్న కపటి ప్రేమకు నిదర్శనం అన్నారు. ఈ కారణంగానే ప్రమాదాలు పెరిగిపోతున్నాయ న్నారు. 2020 నుండి ప్రతి సంవత్సరం 50 మందికి పైగా మరణం, వందలాదిమంది క్ష తగాత్రులు అవుతున్నారన్నారు.ప్రభుత్వం తాత్కాలిక ఉపశమన చర్యలకు పూనుకోవటం తర్వాత వదిలేయటం జరుగుతుందన్నారు. కుటుంబాలను ప్రభుత్వం యాజమాన్యం పూర్తిగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో మాదిరిగా మన దేశంలో కూడా కట్టుదిట్ట ఆయన భద్రత చర్యలు, వాటిని అమలు చేస్తే కఠినమైన చట్టం ఉండాలన్నారు

# క్రీడల్లో తెలంగాణ స్థాయిని పెంచుతాం

### ■ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
### ■ హకింపేట స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించిన మంత్రి



**శామీర్‌పేట, జూలై 01 (నవభూమి ప్రతినిధి) :** క్రీడల్లో తెలంగాణ స్థాయిని పెంచేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం తూముకుంట మున్సిపాలిటీ హకింపేట పరిధిలోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో హకింపేట స్పోర్ట్స్ స్కూల్ క్రీడాకారులు దేశం కోసం ఆడే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గతంలో విధంగా కాకుండా క్రీడాకారులకు నాణ్యమైన భోజనాన్ని నాణ్యమైన ఆటను అందించి మార్పు కనిపించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తాను క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎంతో ఉత్సాహంగా ఇక్కడికి రావడం జరిగిందని కానీ తాను ఊహించిన విధంగా కనిపించడం లేదని నిరుత్సాహం చెందారు. స్పోర్ట్స్ స్కూల్ నుండి బయటికి వెళ్లిన క్రీడాకారులు ఉస్మానియా మెడికల్ కాలేజీలో చదివిన విద్యార్థులకు ఉన్నంత విలువ పెరిగేలా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇకపై మార్పు కనిపించే విధంగా ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రీడాశాలలో మార్పు తెచ్చేందుకు ప్రతినెల సందర్శిస్తానని, క్రీడా శాఖ మంత్రిగా తన శాఖకు న్యాయం చేకూరుస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, ఎస్ఓడి మమత, కోచ్ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.